
# నవభూమి వరంగల్

అనుబంధం

27 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన

# భద్రతా ఏర్పాట్లు



**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 26, నవభూమి:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో 150 మంది పోలీస్ సిబ్బంది, అధికారులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగేందుకు అధికారులు, సిబ్బంది సమర్ధంగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని 16 పోలింగ్ కేంద్రాల్లో 1663 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో భద్రతను కట్టుదిట్టంగా అమలు చేయడానికి 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టంలోని 144 సెక్షన్‌ను అమల్లో ఉందని 100 మీటర్ల, 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు విధించామని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా తిరగకూడదని, పార్టీ జెండాలు, గుర్తులు, ప్లేకార్డులు ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వినియోగించకూడదని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం నేరంగా పరిగణించబడుతుందని, ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు ఎన్నికల నియమాలను పాటించి, ఎన్నికలు ప్రశాంతంగా సాగేందుకు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును

# పరిశీలించిన కలెక్టర్

- వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి
- జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నభభూమి ప్రతినిధి ఫిబ్రవరి 26** జిల్లా పరిధిలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో పాటు సంబంధించిన పోలీ%శీ%గ్ కేంద్రాలు,పంపిణి సామాగ్రిని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. పోలింగ్ (గురువారం) ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00గంటల వరకు జరగనున్న నేపథ్యంలో బుధవారం డీవోసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి. పోలింగ్ సిబ్బంది(పీవో, ఏపివో,,వోపీవో, మైక్రో అబ్జర్వర్స్)ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని అందుకొని, కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్ళిన ప్రక్రియని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి, స్వయంగా పరిశీలించారు పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ సూచనలిచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామన్నారు 12 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు వంటి అన్ని వసతులు సమర్ధంగా అందుబాటులో ఉంచినట్లు ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలపై తెలిపారు. మొత్తం ఓటర్లు:1,002సిబ్బంది నియామకం:17 మంది పివోన్ 18 మంది, ఎపివోన్ 37 మంది వోపివోన్ 18 మంది మైక్రో అబ్జర్వర్లనీ తెలిపారు. రూట్ ప్లాన్: ప్రతి మూడు మండలాలకు ఒక రూట్ చొప్పున4రూట్లు ఏర్పాటుతో సెక్టోరియల్ అధికారులు: నలుగురుని యామకమన్నారు. సమగ్ర మౌలిక సదుపాయాలకు తాగునీరు, విద్యుత్,ఫర్నిచర్,మూత్రశాలలు,సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు:పోలింగ్ సామగ్రి సరైన విధంగా అందిందాలి ఆనే విషయాన్ని చెక్‌లిస్ట్ ఆధారంగా ధృవీకరించాలన్నారు..బ్యాలెట్ పద్ధతి ప్రకారం పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓటింగ్ కేంద్రాలకు బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బంది తరలింపునకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలోఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులను వెంటనే సమాచారం అందించాలన్నారు. జిల్లాలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీవోలు గోపసరాం, వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్ తదితర అధికారులు, పోలింగ్ల సిబ్బంది పాల్గొన్నారు.



## రేవంత్ ప్రభుత్వంలో

# ఆ స్కీమ్ బాగుంది



**మహబూబాబాద్ నభభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ఫోబియా అంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) మహబూబాబాద్‌లో కవిత పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడారు. కొంతమంది రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పదిశాతం సర్కార్ అని పిలుస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. ఆ పనులను నిలిపివేసింది..పలాన చోట పర్సెంటేజీ ఇస్తే పని చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని మండిపడ్డారు. మహిళలకు రూ,. 2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు. పీఆర్ స్టంట్ల మీద ఉన్న సోయి ప్రజలకు పనిచేయడంలో లేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు. బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. కేవలం రాజకీయం తప్పా పరిపాలనపై రేవంత్ సర్కారుకు దృష్టి లేదని చెప్పారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్‌కు ఆ మాత్రం సోయి లేదు.. ఏపీలో ఇదే పరిస్థితి ఏర్పడితే మద్దతు ధర కోసం సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తుచేశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆ మాత్రం సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోతే దాన్ని సందర్శించే సోయి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని ఆగ్రహించారు. ప్రజలకు ఏం చేశారని ప్రచారం చేయడానికి వెళ్లారని నిలదీశారు. రైతు రుణమాఫీ ఎవరికీ పూర్తిగా కాలేదని చెప్పారు. రైతు భరోసా గ్రామాల్లో చాలా మందికి రాలేదని చెప్పుకొచ్చారు. రుణమాఫీ పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని వాపోయారు. క్వింటా మిర్చికి రూ .25 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. వరదలు వచ్చినప్పుడు చేస్తామన్న సాయాన్ని కూడా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరద బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఇళు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. వరదలొచ్చినా, కన్నీళ్లిచ్చినా, కష్టాలొచ్చినా అండగా ఉండేది గులాబీ జెండానే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు.

# మహబూబాబాద్ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**









**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 26, నవభూమి :** నల్లగొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని ఫాతిమా హైస్కూల్ నుంచి జిల్లాలోని 16 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు.ఈ పంపిణీ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ స్వయంగా పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజన్ అధికారులు కే. కృష్ణవేణి, జి. గణేష్, ఎన్నికల నోడల్ అధికారులు, సెక్టరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు తరలిన సామాగ్రి,అధికారులు

**కాటారం,ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:**నేడు జరుగబోయే గ్రాడ్యుయేట్స్ టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా కాటారం లోని 273,498 నెంబర్ల పోలింగ్ కేంద్రాల వద్దకు బుధవారం రోజున మండల అధికారులు ఎన్నికల,సామాగ్రి, అధికారులను అలాట్ చేసి పోలింగ్ కేంద్రాల వద్దకు పంపించారు.పోలింగ్ కేంద్రాల లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల అధికారులు తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి, డిఆర్డిఓ,ఎన్నికల సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీ సాంబశివ దేవాలయంలో వైభవంగా

# మహా శివరాత్రి ఉత్సవాలు

◆ పోతులవాయి గ్రామంలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం













**కాటారం,ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం పోతులవాయి గ్రామంలో బుదవారం రోజున మహాశివరాత్రి ఉత్సవాలను గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం సమయంలో అంకురార్పనం,జలాది పుష్పాది,ధన్యాధివాసం నిర్వహించి,మధ్యాహ్నం సమయంలో గణపతి నవగ్రహ రుద్ర హెూమం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించారు.సాయంత్రం సమయంలో ఆలయ ప్రాంగణంలో వేద మంత్రాల సాక్షిగా ఆలయ పూజారుల ఆద్వర్యంలో శివ పార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సాంబశివ దేవాలయంలో ఈ సంవత్సరం మొదటి సారిగా శివ పార్వతుల కళ్యాణం నిర్వహించగా వివిధ గ్రామాల నుండి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి శివ పార్వతుల కల్యాణాన్ని తిలకించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,మొక్కులు తీర్చుకున్నారు. ఈ కళ్యాణ మహెూత్సవంలో భాగంగా శివ పార్వతుల ఉత్సవ మూర్తుల విగ్రహాలను గారెపల్లి కి చెందిన ఆయించ లహరి - ప్రవీణ్ దంపతులు అందజేయగా,గారెపల్లి గ్రామానికి చెందిన బచ్చు లలిత - అశోక్ దంపతులు పుస్తే మట్టెలు అంద జేసారు.ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ధబ్బేట సరోజన - రాజేష్,ఆలయపూజారి లోకె సురేష్ శర్మ,ఇబ్రహీంపల్లి, పోతులవాయి గ్రామ ప్రజల సహాయ సహకారాలతో గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో శివ పార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు. గారెపల్లి గ్రామానికి చెందిన అనంతుల అనిత - శ్రీనివాస్ దంపతులు, డాక్టర్.ప్రమోద్ దంపతులు,ధబ్బేట సరోజన - రాజేష్ దంపతులు కళ్యాణ మహెూత్సవంలో కూర్చుని కల్యాణాన్ని నిర్వహించారు.కళ్యాణ మహెూత్సవం అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం కల్యాణాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ పూజారి లోకే సురేష్ శర్మ ధన్యవాదాలు తెలియజేసారు.

# సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, లక్ష్మీ నివాసం ప్రారంభం

**వరంగల్, 26 ఫిబ్రవరి ( నవభూమి ):** వరుస సూపర్హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో త్రిపుల్ బొనాంజా ఎంటర్టైన్మెంట్తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు సిద్దమైంది. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులు గా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2(ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు.. మీ జీ తెలుగులో! విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచింది. ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానుంది. జీ తెలుగు ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఈ లాంచ్ ఎపిసోడ్కి ప్రముఖ నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారు.




యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుంది.అంతేకాదు, ఆసక్తికరమైన మలుపులతోసాగే సీరియల్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో అద్భుతమైన కథతో రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించబోతోంది. సాధారణ మధ్యతరగతికి చెందిన లక్ష్మి, శ్రీనివాస్ ల ప్రేమకథ ఆధారంగా ఈ సీరియల్ తెరకెక్కుతోంది. ఈ అందమైన కుటుంబ ప్రయాణం గురించి మరింత తెలుసుకోవాలంటే మార్చి 3 సోమవారం నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే లక్ష్మీ నివాసం సీరియల్ మిస్కాకుండా చూసేయండి.

## కురవి వీరభద్రస్వామిని దర్శించుకొని భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన మహబూబాబాద్ ఎస్పీ







**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 26, నవభూమి:** మహాశివరాత్రి సందర్భంగా కురవి వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల తాకిడి పెరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ స్వయంగా ఆలయాన్ని సందర్శించి, వీరభద్రస్వామిని దర్శించుకుని ఆలయ పరిసరాల్లో పోలీస్ బందోబస్తును పరిశీలించారు.ఆలయ పరిసరాల్లో భక్తుల రద్దీ పెరగడం వల్ల ఎలాంటి అవాంతరాలు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై పోలీస్ బందోబస్తును ఆయన సమీక్షించారు. భక్తులు నిర్బంధంగా, ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేందుకు అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహాశివరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక పహరా ఏర్పాటు చేశారని, భక్తులు కూడా నిబంధనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పోలీసు అధికారులతో పాటు, ఇతర శాఖల అధికారులు, ఆలయ నిర్వాహకులు, భద్రతా సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




### ధ్వజస్తంభం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

# హాజరైన టాస్క్-సిఓఓ సుంకిరెడ్డి

◆ స్వాగతం పలికిన ఆలయకమిటీసభ్యులు,గ్రామస్తులు





**కడ్తాల్,ఫిబ్రవరి 26, నవభూమి:**-కడ్తాల్ మండలంమ్రిపల్లి గ్రామంసత్యాంజనేయ స్వామి దేవాలయంలోధ్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్- సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు.శ్రీసత్యాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నటాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు పాలకుర్ల యాదయ్య గౌడ్,కరుణాకర్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు బాలమోని నారయ్య గౌడ్,సురిగి జంగయ్య గౌడ్,మారమోని రాములు, సురిగి యాదయ్య గౌడ్,నిరంజన్ గౌడ్,మల్లయ్య గౌడ్,ఉడుతా యాదయ్య, రాజు,గౌతం,మహేష్,యశ్వంత్ రెడ్డి, ఈర్లపల్లి



చందు,లక్ష్మన్,రాఘవేందర్, గడిగే శివ,బలమోని శివ,శివ,అజీజ్ లతో పాటుగ్రామస్తులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### స్కూల్స్‌లో తెలుగు తప్పనిసరి తెలంగాణ ప్రభుత్వం

# సంచలన నిర్ణయం ఉత్తర్వులు

**హైదరాబాద్-నవభూమి:**రోజు రోజుకి తెలుగు భాషను మాట్లాడేవాళ్లు తగ్గిపోతున్నారు. తెలుగు నేర్చుకోవాలని ఆసక్తి కూడా విద్యార్థులలో కనిపించడం లేదు. తెలుగు వాళ్ళుగా పుట్టిన ప్రతి ఒక్కరు తెలుగు మాట్లాడవలసిన అవసరం ఉన్నచోట తెలుగు రానట్టుగా ఇంగ్లీష్ మీడియం లో చదువుతున్న తీరు తెలుగు వాళ్ళ మనుగడను ప్రశ్నిస్తోంది.తెలుగు భాష విషయంలో తెలంగాణా ప్రభుత్వం సంచలన నిర్ణయం ప్రస్తుతం మన తెలుగు రాష్ట్రాలలోనే తెలుగు రానివాళ్ళు, తెలుగులో మాట్లాడలేని వాళ్ళు చాలా మంది ఉన్నారు. కనీసం బస్సు మీద రాసిన ఊరిపేరు కూడా చదవలేని దారుణమైన పరిస్థితిలో కొందరు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా తెలుగు భాష విషయంలో ఒక సంచలన నిర్ణయం తీసుకుంది.తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సి బి ఎస్ సి, ఐసిఎస్సి, ఐబి సహా ఇతర బోర్డు పాఠశాలలలో కూడా తెలుగును తప్పనిసరిగా బోధించాలని ఆదేశాలు జారీ చేసింది.

ఇక తొమ్మిదవ తరగతి వారికి 2025 2026 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేలా చూడాలని విద్యాశాఖకు సూచనలు కూడా చేసింది.అమలుకు నిర్ణయం పదో తరగతికి 2026 - 2027 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వులలో పేర్కొంది. ఈ మేరకు విద్యాశాఖకు మార్గదర్శకాలను జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం. ఇక ఈ నిర్ణయంతో తప్పనిసరిగా ప్రతి ఒక్కరు తెలుగు చదవాలని చెప్పడంతో తెలుగు భాషకు కొంత జవసత్వాలు వచ్చే అవకాశం ఉందని తెలుగు పండితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగ, ఉపాది అవకాశాలు పెరుగుతాయ్ అంతేకాదు తెలుగు భాషను చదువుకున్న వారికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అన్ని పాఠశాలలలో తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా బోధించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తెలుగు భాషకు పట్టం కట్టడమేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సీ రెడ్డి


### పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 26** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ ఛైర్మెన్ మంజుల భాస్కర్ పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 26** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాస్థానంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం

**కాటారం,ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం నాచారం గ్రామంలోని మల్లన్న గుట్టకు చాలామంది భక్తులు వస్తారని వారికి తాగడానికి సరైన నీటి సదుపాయం లేదని గుట్టకు వచ్చే భక్తులు త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడతారని ఆ ఊరిలోని యువత ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి వారి టీం సభ్యులతో మాట్లాడి మల్లన్న గుట్టకు వచ్చే భక్తుల కోసం త్రాగడానికి కూలింగ్ వాటర్ క్యాన్ లను ఏర్పాటు చేశారు. అలాగే ఫౌండేషన్ యూత్ ప్రెసిడెంట్ చింతకింది రాజు మాట్లాడుతూ ఛైర్మన్ అయిలి మారుతి ఆదేశాల మేరకు గుట్టకు వచ్చే ఎంత మంది భక్తుల కైనా తాగునీరు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియ జేశారు.




# వరాత్రి సందర్భంగా సందడిగా మారిన దేవాలయాలు














**కాటారం,ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి కాటారం మండలంలోని పలు దేవాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నుండే భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. కాటారం మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం,దన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం, బొప్పారం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం,గారెపల్లి లోని శ్రీ భక్తాంజనేయ దేవాలయం, కాటారం లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, మహాదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలోని శ్రీ మందరగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రోజున మహా శివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ఆ పరమ శివునికి అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయాల్లో తెల్ల వారు జామున ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పూజారులు స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులకు అవకాశం కల్పించారు. భక్తులకు తగినట్లుగా ఆలయ అధికారులు,ఆలయ కమిటీలు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తుల జయజయ ధ్వానాలు,మంగళ వాయిద్యాలు,వేదమంత్రాల నడుమ స్వామి వారిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయాల అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేశారు. కొన్ని దేవాలయాల వద్ద వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు.

# పాలకుర్తి సోమేశ్వర ఆలయం వద్ద ఎంపీడీవోకు ఘరాభావం



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 26** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో ఆవుల రాములు, పాలకుర్తి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారి, ఇతర కార్యదర్శులు బుధవారం కారులో బ్రహ్మోత్సవాల డ్యూటీకి వెళ్ళు తుండగా వెలుగు స్కూలు వద్ద డ్యూటీలో ఉన్న పోలీసులు అడ్డుకున్నారు. డ్యూటీలో ఉన్న పోలీసులు అరగంటకు పైగా వారిని నిలిపివేశారు. దీంతో పోలీసులకు వారికి వాగ్వాదం అయినది. మండల స్థాయి అధికారి వాహనాన్ని కూడా అనుమతించకపోవడం విమర్శలకు తావిస్తుంది.

# పెబ్బేరు మున్సిపాల్'కు 30 పడకల హాస్పిటల్ మంజూరు

### వనపర్తి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు (నవభూమి):** పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణంలో ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడు చేయాలని గత ప్రభుత్వ మంత్రులను, జిల్లా అధికారులను మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ ఎన్నోసార్లు వినతి పత్రాలను అందజేసిన పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తర్వాత వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి 44వ జాతీయ రహదారినీ ఆనుకుని ఉన్న పెబ్బేరు పట్టణంలోని ఆసుపత్రికి అత్యవసర సేవల అవసరం ఎక్కువగా ఉంటుందని దాంతో పాటు పెబ్బేరు పట్టణంలోని 25 వేల జనాభా పెబ్బేరు మండలంలోని 25 నుంచి 30 వేల జనాభాకు ఈ ఆరోగ్య కేంద్రం నుంచే వైద్య సేవలు అందించాల్సి ఉంటుందని పెరుగుతున్న జనాభాను జాతీయ రహదారిని దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని పెబ్బేరు పట్టణ ప్రజల తరఫున కోరారు. వనపర్తి ఎమ్మెల్యే ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి, తీసుకువెళ్లి 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసినందుకు పెబ్బేరు మండల ప్రజల తరఫున బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘ రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు మాజీ సర్పంచ్ అక్కి సుశీల శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

# పూల రవీందర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కాసోజు బ్రహ్మాచారి

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 26** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో ఈనెల 27న జరగబోయే వరంగల్ నల్గొండ ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బీసీ బిడ్డ పూల రవీందర్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ కాసోజు బ్రహ్మాచారి ప్రచారం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులను కలసి ప్రశించే గొంతుక పూల రవీందర్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ అభ్యర్థులను గెలిపించి చరిత్ర సృష్టించాల న్నారు. టీం సభ్యులు ఎల్ విజయ్ం, రాజు, నరేష్ పాల్గొన్నారు

